

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 02 మే 2025 పేజీలు : 04


# సత్యసాయి ఆశీస్సులతో పుట్టపర్తికి పూర్వవైభవం తీసుకువద్దాం

- సత్యసాయి ట్రస్టు సహకారంతో బాబా శత జయంతోత్సవాల నాటికి అత్యంత సుందర పట్టణంగా ముస్తాబు చేద్దాం
- పుట్టపర్తి నగర అభివృద్ధి పై అధికారులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమీక్ష

పుట్టపర్తి టౌన్, మే 01, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి పూర్వ వైభవం తీసుకొద్దామని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ అధికారులకు సూచించారు. సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల వేడుకల ఏర్పాట్లపై పుట్టపర్తి నగర అభివృద్ధి పనులపై గురువారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకినాడ నుంచి వచ్చిన ఆర్కిటెక్ ఇంజనీర్ గణేష్ ,టూరిజం జిల్లా అధికారి నర్సయ్య ,ఇంచార్జి తహసిల్దార్ కళ్యాణ్, ఎస్ ఈ విశ్వనాథ్ రెడ్డి, డి ఈ గంగాధర్ ,ఆర్ డబ్ల్యూఎస్ ,మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ఇతర శాఖ అధికారులతో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమీక్ష నిర్వహించారు. ముందుగా ఆర్కిటెక్ ఇంజనీర్ గణేష్ తో ఈ అభివృద్ధి పనుల డి పి ఆర్ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నగరాన్ని సుందర పట్టణంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ ఏడాది నవంబర్ 23న జరిగే బాబా శతజయంతోత్సవాల నాటికి పుట్టపర్తి నగరంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా రూ 105 కోట్లతో చిత్రావతి రోడ్డు విస్తరణ తో పాటు నదీ పరివాహక ప్రాంతంలో అత్యంత సుందరీకరణ పనులు త్వరగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో సుమారు 167 కోట్లతో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అది త్వరగా మంజూరు అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు తో పాటు పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించారు. అంతేకాకుండా పుట్టపర్తి నగర ప్రధాన రహదారులతో పాటు పుట్టపర్తికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రహదారులన్నీ అందంగా తీర్చిదిద్దే విధంగా ఆర్ అండ్ బి శాఖ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి వాటికి అవసరమయ్యే నిధుల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. సత్య సాయి ట్రస్ట్ సహకారంతో బాబా శతజయంతి వేడుకలకు పుట్టపర్తి నగర అభివృద్ధి తో పాటు వివిధ అభివృద్ధి పనులు త్వరగా జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పుట్టపర్తిని బ్యూటిఫుల్ సిటీగా బెంగళూరు గ్రీన్ సిటీ తరహాలో హాబీబియా మొక్కలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. సత్యసాయి ట్రస్టు సహకారంతో పుట్టపర్తి ప్రధాన రహదారులపై మహాత్ముల విగ్రహాల ఏర్పాటు ,ఇండోర్ స్టేడియం మ్యూజియం అదనపు మరుగుదొడ్లు త్రాగునీరు ఏర్పాటుకు ఆయా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిపాదనలు పంపాలని కోరారు. ముఖ్యంగా పారిశుద్ధం పై ప్రత్యేక సాధించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. చిత్రావతి చెక్ డాం ప్రత్యేకంగా నింపడానికి బుక్కు పట్నం చెరువు నుంచి నీటిని సరఫరా చేయడానికి రూ. 3కోట్లతో నీటి ఎత్తిపోతల పథకం అమలుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆ శాఖ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. అదేవిధంగా చిత్రావతి రోడ్డు విస్తరణ చేస్తున్నందున ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇరిగేషన్ భూమిని ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారందరికీ నోటీసులు ఇచ్చి వాటిని త్వరగా తొలగించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



అధికారులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు

- ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకోవడంతో దొరకని ఆచూకీ - బెయిల్ కోసం ప్రకాష్ రెడ్డి ప్రయత్నాలు?
- నేడు పైలట్ ,కో పైలట్ విచారణకు హాజరు అయ్యేనా? - పెనుకొండ పోలీసులు నోటీసులు

అనంతపురం, మే 1, (ప్రభాతవార్త బ్యూరో)

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్ రెండో తేదీన రామగిరి మండల టూర్లో హెలికాప్టర్ దెబ్బతిన్న సంఘటన సంబంధించి వైసీపీ నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ప్రకాష్ రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టడం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని పోలీసులు అనుమానిస్తూ ప్రకాష్ రెడ్డి పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసారు. ప్రకాష్ రెడ్డి రెచ్చగొట్టలేదు మా వద్ద వీడియోలే సాక్ష్యం ఉన్నాయని వైసిపి వారు చెబుతున్నప్పటికీ పోలీసులు మాత్రం తమదైన శైలి లో ప్రకాశ్ రెడ్డి పై కేసు నమోదు చేసి పోలీసు బృందాలు విచారణకు రంగంలో దిగాయి. అయితే తనపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సెల్లు స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు తెలియ వచ్చింది. తగిన ఆధారాలతో కోర్టుకు సమర్పించి ముందస్తు బెయిల్ కోసం ప్రకాష్ రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇదిలా ఉండగా వైఎస్ జగన్ పర్యటనలో దెబ్బతిన్న హెలికాప్టర్ కి సంబంధించి ఇప్పటికే ఒకసారి సికే పల్లె పోలీసులు బెంగళూరులోని సంబంధిత సంస్థ పైలెట్ కు, కో పైలెట్ కు విచారణకు రావాలని నోటీసులు ఇవ్వగా కో పైలట్ మాత్రమే విచారణకు హాజరయ్యారు. పైలెట్ విచారణకు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మే నెల రెండో తేదీన విచారణకు రావాలని సంబంధిత పైలెట్ కు, కో పైలెట్ కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. మే రెండో తేదీ అంటే శుక్రవారం అయినా పైలెట్ విచారణ కు హాజరవుతారా లేదా అన్నది సస్పెన్స్ గా ఉంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన హెలికాప్టర్ దెబ్బతిన్న ఘటనపై శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు చేపట్టిన విచారణ ఇంకా కొనసాగుతోంది. బెంగళూరులోని చిప్సన్ ఏవియేషన్ హెలికాప్టర్ కో పైలెట్ లను సుమారు నాలుగున్నర గంటల పాటు గతంలో పోలీసులు విచారించారు. ఇప్పుడైనా పైలెట్ విచారణకు వస్తే విచారణ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఇటీవల దారుణహత్య కు గురయ్యారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 8వ తేదీన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా కుంటిమద్ది వద్ద హెలీపాడ్ ఏర్పాటు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను చూసేందుకు వేలాది గా తరలివచ్చిన ప్రజలు, వైఎస్సార్ సీపీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఇదే సమయంలో కుంటిమద్ది హెలీపాడ్ వద్ద కు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాగానే.. హెలికాప్టర్ ను వేలాది మంది చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతింది. విషయాన్ని గుర్తించిన పైలెట్... తిరుగు ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తీసుకెళ్లలేమని చెప్పడంతో రోడ్డు మార్గాన బెంగళూరుకు తిరిగి వెళ్ళారు. వైఎస్ జగన్ అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ హెలికాప్టర్ లోనే పైలట్ కో పైలట్లు బెంగళూరుకి వెళ్లిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన చిప్సన్ ఏవియేషన్ హెలికాప్టర్ పైలెట్ అనీల్ కుమార్, కో పైలెట్ శ్రేయాస్ జైన్ లు పోలీసుల విచారణలో ఏమి చెప్తారు అన్నది ఆసక్తికరంగా ఉంది.



మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

# తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు అనుమతి

- తాడపత్రి నియోజకవర్గంలో పర్యటించేందుకు అనుమతి - ఐదు వాహనాల కంటే మించితే తాడపత్రి డిఎస్పి అనుమతి తీసుకోవాలని కోర్టు ఆదేశం - హైకోర్టు జడ్జి హరినాథ్ తీర్పు

అనంతపురం, మే 1, (ప్రభాతవార్త బ్యూరో)

వైసీపీ నేత, అనంతపురం జిల్లా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడపత్రి లో నివాసం ఉండేందుకు,తాడపత్రి నియోజకవర్గం లో పర్యటించేందుకు గురువారం రాష్ట్ర హై కోర్టు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఊరట కలిగించి నట్లు అయ్యింది.. ఇప్పటివరకు శాంతి భద్రతల సమస్యగా ఉంటుందని చెబుతూ తాడపత్రిలో పర్యటించేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి జిల్లా పోలీసు అధికారులు అనుమతి నిరాకరిస్తూ వచ్చారు.. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు చర్చనీయాంశంగా మారింది. ఇరువర్గాల వాదనలు విన్నతర్వాత రాష్ట్రహైకోర్టుజడ్జి హరినాథ్ తీర్పిస్తూ మాజీఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిను తాడపత్రి నియోజకవర్గంలో తిరిగేందుకు అనుమతి ఇవ్వడంతోపాటు శాంతి పద్ధతుల సమస్య తలెత్తకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని తీర్పుచెబుతూఉత్తర్వులు ఇచ్చారు. ఐదువాహనాలకంటే ఎక్కువగా వెళితే తాడపత్రి డిఎస్పీ అనుమతితీసుకోవాలని హైకోర్టు తీర్పించింది. రిట్ పిటిషన్ నెం: 23241/2024 మేరకు ఇరు వర్గాల వాదన విన్న తర్వాత పై విధంగా హైకోర్టుతీర్పించింది. 2024 శాసనసభ ఎన్నికల తర్వాత తాడపత్రి నియోజకవర్గంలోకి అనుమతించడం లేదని, తాడపత్రిలో తన ఇంటికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, తాడపత్రిలో తన ఇంటి పై దాడి జరిగిన పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. ఈ పిటిషన్ పై ఇరువర్గాల వాదనలు హైకోర్టు జడ్జి విన్న తర్వాత పై మేరకు తీర్పించినట్లు సమాచారం..



మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

# కదిరిలో ఘనంగా 139వ మేడే వేడుకలు

- కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం
- మేడే దినోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మే 1 ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మేడే వుడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమా యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తున్నారన్నారు. తన కుటుంబ సభ్యుల మాదిరిగా కార్మికుల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. మున్సిపాలిటీల్లోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస ఊత పదవీ విరమణ చేసిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరగా నెలరోజుల్లోపు సమస్య పరిష్కారంతోపాటు ప్రతి కార్మికునికి ఇంటిని నిర్మించే విధంగా చర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సురేందర్ చౌదరి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, సూరి, బాబునాయక్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించి కార్మికుల గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

# కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన ఘనత వైఎస్ జగన్‌దే

- కూటమి పాలనలో అన్ని వర్గాలకు మోసం - వైసిపిజిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- ఘనంగా వైసిపి ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ వేడుకలు

అనంతపురం సిటీ, మే 1 ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి కి మాత్రమే సాధ్యమైందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమా నికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ట్రేడ్ యూనియన్ జెండాను ఆవిష్కరించి కేక్ కటింగ్‌ను చేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మ ఆటాడ్లడుతూ.. వైసిపి ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల కార్మికులకు స్వర్ణయుగంగా నిలిచిందన్నారు. ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు ఆటో కార్మికులకు ప్రతియేటా రూ.10వేలు చెల్లించడం, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్మికులకు జీతాలు పెంచడం, మెడికల్ కార్మికుల్ కు బాసటగా నిలవడం వంటి ఎన్నో కార్యక్రమాలను వైసిపి పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టి కార్మికుల పక్షపాతిగా నిలిచారన్నారు. కూటమి పాలనలో అన్ని వర్గాల కార్మికులను మోసం చేశారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కార్మికులకు అమలు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.



కేక్ కటింగ్ నిర్వహిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

# మడకశిర బైపాస్ కెనాల్‌కు ఆమోద ముద్ర వేస్తూ ఆర్థిక శాఖ అనుమతి కోరిన ప్రభుత్వం..!

ఎం. ఎస్. ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ మే 1, ప్రభాతవార్త,

మడకశిర నియోజకవర్గ ప్రజలకు, రైతాంగానికి సంజీవనిలా భావిస్తున్న హంద్రీనీవా బైపాస్ కెనాల్ అలైన్మెంట్ ను మారుస్తూ గొల్లపల్లి నుండి మడకశిరకు నేరుగా కృష్ణ జలాలు చేరే విధంగా బైపాస్ కెనాల్ ను నిర్మాణం చేపట్టి నియోజకవర్గ చెరువులన్నింటికీ కృష్ణా జలాలను తెస్తామన్న ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, ప్రభుత్వం మడకశిర బైపాస్ కెనాల్ మంజూరుకు ఆమోద ముద్ర వేస్తూ ఆర్థికశాఖ అనుమతి కోసం ఫైల్ ను పంపడం జరిగిందని మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ బైపాస్‌కెనాల్ నిర్మాణంపూర్తయితే నియోజకవర్గంలో తాగునీరు సాగునీరుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నియోజకవర్గం సస్యశ్యామలంగా తయారవుతుందని మడకశిర శాసన సభ్యులు ఎం.ఎస్.రాజు,మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి తెలియజేయడం జరిగింది. ఎన్నికల అనంతరం మడకశిర నియోజకవర్గానికి ముఖ్యమంత్రి పర్యటనలో ఇచ్చిన వాగ్దానం మేరకు హంద్రీనీవా బైపాస్ కెనాల్ నిర్మాణానికి ఆమోదముద్ర వేసిన నారా చంద్రబాబు నాయుడు మడకశిర నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ మీకు రుణపడి ఉంటారని కొనియాడడం జరిగింది.

# పేదల మొహాల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మే 01, ప్రభాతవార్త

పేదల మొహాల్లో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎస్బిఐ రోడ్డు, బిఎస్ఎన్ఎల్ కాలనీ వీధిలో గురువారం పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ ను ఒకేసారి 1000 లకు పెంచి నెలకు మొత్తం రూ.4000 లు అందజేస్తోందని తెలిపారు. ఒకే రోజు 65 లక్షల కుటుంబాలకు రాష్ట్రవ్యాప్తంగా రూ.4400 కోట్లు పింఛన్లు మంజూరు చేసి గ్రామాల్లో ఒక పండుగ వాతావరణం నెలకొనే విధంగా ప్రభుత్వం ప్రతి నెల1న చర్యలు తీసుకుందని చెప్పారు. కుల మతాలకు,పార్టీల కతీతంగా పేదలకు పెన్షన్లు మంజూరు చేసి ఇది మంచి ప్రభుత్వమని సగర్వంగా ప్రజల ముందుకు పోతున్నామని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కొనసాగు తున్న కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. అంతకు ముందు బిజెపి కూటమి పార్టీ నాయకులు ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించి సన్మానించారు.పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబుముఖ్యమంత్రి సహా య నిధి ద్వారా రూ.17 లక్షల 73 వేలు చెక్కులు పంపిణీపేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. ఆస్పత్రిలో చికిత్స పొంది లక్షలాది రూపాయలు వైద్య చికిత్సల ఖర్చు చేసుకొని ఆర్థికంగా చితికిపో యిన పలు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయ చెక్కులను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పేదలకు జబ్బు చేస్తే రోగం నయం చేసుకోవ డానికి లక్షలాది రూపాయలు ఆస్పత్రులకు చెల్లించలేని పేదలకు ప్రభుత్వం అండగా ఉండి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు ఎంతో మంచి నిర్ణయాన్ని తీసుకు న్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి వెంగళమ్మ చెరువు కు చెందిన చక్రవర్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 10 లక్షల రూపాయలు, బి గోపాల్ రూ.5 లక్షల 50 వేలు, నల్లమాడ మండలం కుటాలపల్లికి చెందిన దుద్దుకుంట సోమశేఖర్ రెడ్డికి 2,13,406 ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బాధిత కుటు ంబాలకు అందజేశారు. టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ శంకరప్పకు ఎమ్మెల్యే ఘన నివాళి పుట్టపర్తి మండలం మామిళ్ళ కుంట క్రాస్ లో డాక్టర్ గుడిపాటి శంకరప్ప వర్ధంతికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. కీర్తిశేషులు డాక్టర్ శంకరప్ప సమాధి ఘాటు వద్ద ఎమ్మెల్యే పల్లె సింధూర పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడికి విచ్చేసిన టిడిపి నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. శంకరప్ప వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టణ టీడీపీ కన్వీనర్ రామాంజనేయులు , రూరల్ మండల కన్వీనర్ విజయ్ కుమార్ బాలాజీ కాలేజ్ కరస్పాండెంట్ విశ్వనాథ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి ,టీడీపీ యువ నాయకులు రామారావు, లక్ష్మీపతి, శ్రీరామ్ రెడ్డి, కొత్తచెరువు టిడిపి సీనియర్ నాయకులు సాలక్ గారి శ్రీనివాసులు ,పుల్లప్ప ,ఓబులేసు ,విజయ్, చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, పై పల్లి శ్రీధర్, బద్రి తదితరులు పాల్గొన్నారు.






పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

02ATP27_02ATP27.qxd 01-05-2025 PM 10:42 Page 1



# చెలిమేపల్లిలో బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

బ్రహ్మసముద్రం మే 1 ప్రభాతవార్త


బాల్య వివాహాన్ని ఆపుతున్న దృశ్యం

**వార్త ప్రభావం**

మండలం పరిధిలోని చెలిమేపల్లి గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారం మేరకు అంగన్వాడి సూపర్వైజర్ రామాంజనమ్మ వీఆర్వో లక్ష్మన్న పోలీసులు అంగన్వాడి టీచర్ తో కలిసి బాల్య వివాహం సన్నాహాలు చేస్తున్న వారిని అడ్డుకొని బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా జరిగే అనర్థాలు గురించి తల్లిదండ్రులకు ఆడపిల్లకు అవగాహన కల్పించి బాల్య వివాహం చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులకు బంధువులకు వివరించారు

# మల్బరీ సాగు పైన అవగాహన కార్యక్రమము

బ్రహ్మసముద్రం మే 01 ప్రభాతవార్త


మల్బరీ సాగుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని అంజయ్య దొడ్డి గ్రామ రైతు లకు పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో పట్టుపరిశ్రమ శాఖ అందించు రాయితీలు, మల్బరీ సస్యరక్షణ చర్యలు పట్టు సాగు పైన అవగాహన కార్యక్రమాన్ని టెక్నికల్ అసిస్టెంట్ నాగేంద్ర అగ్రికల్చర్ అసిస్టెంట్ రంగస్వామి రైతులకు వివరించారు పట్టుపరిశ్రమ శాఖ ద్వారా అమలవుతోన్న వివిధ పథకాలు మరియు రాయితీల గురించి తెలిపారు. మల్బరీ లో నూతన యాజమాన్య పద్ధతుల గురించి, పంట దిగుబడి గురించి, మల్బరీ ద్వారా స్థిరమైన ఆదాయం పొందే మార్గాల గురించి క్షుణ్ణంగా వివరించారు. రైతులు ప్రభుత్వ రాయితీలను సక్రమంగా ఉపయోగించుకుని మల్బరీ సాగు చేపట్టవలసిందిగా సూచించారు

# లేపాక్షిలో ఘనంగా మేడే వేడుకలు

లేపాక్షి, మే 01 ప్రభాత వార్త


ఏఐటియుసి జండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని నీలం సంజీవరెడ్డి నగర్‌లో మేడే వేడుకలు గురువారం ఏఐటియుసి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను నారాయణరెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి టి శివప్ప మాట్లాడుతూ కార్మికుల పని ఒత్తిడినే తగ్గించి ఎనిమిది గంటలకే పరిమితం చేసిన సందర్భంగా మేడే నిర్వహిస్తు న్నట్టు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గౌతం కుమార్, మారయ్య, జగదీష్, సిద్ధప్ప, లేపాక్షి నాగరాజు,ఎన్ ఆర్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి బయలుదేరినకూటమి నేతలు

లేపాక్షి మే 1 ప్రభాత వార్త:


అమరావతి బయలు దేరుతున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో అమరా వతి పునర్ నిర్మాణ కార్యక్రమానికి గురువారం లేపాక్షి మండలం నుండికూటమి నేతలు ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ కుమార్ రెడ్డి, బస్సు బయలుదేరే వరకు అక్కడే ఉండి అవసరమైన సౌకర్యాలను కల్పించారు. మండలంలోని గ్రామాల నుంచి కూటమినేతలు అమరావతి బయలుదేరి వెళ్లారు.

# ఘనంగా మే డే వేడుకలు


ర్యాలీలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

చిలమత్తూరు, మే 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో యుటిఎఫ్, సీఐటీయూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలు జెండా ఆవిష్కరణతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 1886లో చికాగో కార్మికుల పోరాట ఫలితంగా వచ్చిన 8 గంటల పని హక్కును రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ల ద్వారా ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల ఐక్యతను ప్రతిబింబించే ర్యాలీని బస్టాండ్ నుండి నిర్వహించారు. డప్పులు నృత్యాలతో ఊరేగిన ఈ ర్యాలీ ప్రజలకు ఆకర్షణగా నిలిచింది. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.

# గోవిందప్ప కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నేతలు


నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

చిలమత్తూరు,మే 1 ప్రభాతవార్త

మండలంలోని శెట్టిపల్లిగ్రామంలోని ఎస్‌సీకాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గోవిందప్పకుటుంబాన్ని గురువారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రంగారెడ్డి పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు గోవిందప్ప కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి గోవిందప్ప కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వ్యక్తిగతంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకిరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, మల్లిరెడ్డి విజయ్, బాబా ఫక్రుద్దీన్, ముజాపూర్ అంజి, నారాయణస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కుటుంబానికి తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# బాలయ్య సన్మాన సభకు భారీ ఏర్పాట్లు

## పరిశీలించిన ఎస్.పి, నాయకులు


సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్.పి. రత్న తదితరులు

హిందూపురం మే 1 ప్రభాతవార్త

స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో ఈ నెల నాలుగున పెద్దఎత్తున నిర్వహించనున్న పౌరసన్మానసభ కార్యక్రమ ఏర్పాట్లను గురువారం ఎస్పీరత్న, టిడిపినాయకులు పరిశీలించారు. ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్‌సురేంద్ర, శ్రీనివాసరావు, పీఏలువీరయ్య,బాలాజీ, మున్సిపల్ చైర్మన్ రమేష్‌కుమార్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, నాయకులు నాగరాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఎన్బికె ఫ్యాన్స్ కన్వీనర్ నంబూరి సతీష్ తదితరులతోపాటు డిఎస్పీమహేష్, సిఐలు రాజగోపాల్‌నాయుడు, జనార్దన్, కరీంఉన్నారు. మైదానంలో వేదికఏర్పాటు మొదలగు వాటిని హైదరాబాదుకు చెందిన శ్రేయఈవెంట్స్ వారు స్థానిక రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేటర్స్ మోహన్ సహకారంతో నిర్వహించనున్నారు. ఉమ్మడి అనంతపురంజిల్లా నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు బెంగళూరునుంచి నేరుగా బాలకృష్ణ సభాస్థలికి విచ్చేస్తారు. వేదిక ముందు భాగం మోస్ట్ ఇంపార్టెంట్ పర్సన్ లు(ఎంఐపి), ప్రెస్ గ్యాలరీ తర్వాత వివిఐపి గ్యాలరీ, తదుపరి విఐపి గ్యాలరీ, దాని వెనక పదివేల మంది కూర్చునే విధంగా కుర్చీలు ఏర్పాటు చేయనున్నారు. సభాస్థలి వద్దకు అభిమానులు లేదా కార్యకర్తలు దూసుకు రాకుండా బారికేడ్లను వేయాలని నిర్ణయించారు. ఎలాంటి భద్రతా వైఫల్యాలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్థానిక పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్ యాదవ్, ప్రెస్ వెంకటేష్ భాస్కర్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# సువర్ణ వాసవి విగ్రహానికి విశేష అభిషేకాలు

హిందూపురం మే 1 ప్రభాతవార్త




అభిషేకాలు చేస్తున్న సంఘం అధ్యక్ష, కార్యదర్శులు

దక్షిణ భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా హిందూపురం పట్టణమందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సుమారు మూడు కోట్ల విలువైన రెండున్నర కిలోల బరువున్న నూతన బంగారు వాసవి మాత విగ్రహం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు జేపికే రాము, శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు తదితరులు విశేష అభిషేకాలు చేశారు. ఆర్య వైశ్యుల తో పాటు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు.

# వైభవంగా దీపోత్సవం

హిందూపురం టౌన్ మే 01 ప్రభాతవార్త


దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

హిందూపురం మండలం చలివెందుల గ్రామంలో గురువారం శ్రీ లక్ష్మి గవి రంగనాథ స్వామి దీపోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలో జరిగిన దీపోత్సవ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి దీపాలు మోసారు. ఉదయం స్వామివారికి అభిషేకం సహస్రనామ పూజ తో పాటు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా నేడు మధ్యాహ్నం 12 గంటలకు బ్రహ్మ రథోత్సవం, అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా రమేష్ రెడ్డి దంపతుల జన్మదినం

హిందూపురం టౌన్ మే 01 ప్రభాతవార్త


కేక్ కట్ చేస్తున్న రమేష్ రెడ్డి దంపతులు

బిజెపి రాష్ట్ర నాయకుడు, సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డిల జన్మదిన వేడుకలు గురువారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. రమేష్ రెడ్డి దంపతుల జన్మదిన సందర్భంగా హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ హాజరై వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరి మధ్య కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా 11వ వార్డులో ఉచిత కుట్టుమిషన్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, రమేష్ రెడ్డిలు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సహకార ఆర్థికసంస్థ,బీసీ కార్పొరేషన్ సోషల్ఏజెన్సీ పీపుల్స్‌ఎంప్లాయిమెంట్ సహకారంతో మోడల్ కాలనీలో కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషించేదగ్గ విషయమని అన్నారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడిగా కులశేఖర్ రెడ్డి

హిందూపురం మే 01 ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడిగా చిలమత్తూరు మండలం భూమయ్యగారి పల్లికి చెందిన వైసీపీ యువ నాయకుడు కులశేఖర్ రెడ్డిని ఆపార్టీ అధిష్టానం గురువారం నియమించింది. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పలు అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించారు ఈక్రమంలో కులశేఖర్‌రెడ్డిని పార్టీగుర్తించి అవకాశం కల్పించింది. ఈసందర్భంగా కులశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ విభాగం హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ కు, హిందూపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామస్థాయిలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు కులశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్వగురు, జగజ్యోతి బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం..!

**-పీఠాధిపతి చెన్నబసవరాజేంద్రస్వామి, ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి, చెన్నవీరశివాచార్యస్వామి -10వ తరగతిలో ప్రతిభ కనబర్చిన వీరశైవ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల ప్రధానం**






బసవేశ్వరుని జయంతి సందర్భంగా వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో జరిగిన భారీ ప్రదర్శన దృశ్యం, కార్యక్రమంలో మాట్లాడుతున్న గవిమఠ సంస్థానం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి. చిత్రంలో ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి, రూరల్ సీఐ సయ్యద్ చిన్నగౌస్ తదితరులు, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త

విశ్వగురు, జగజ్యోతి బసవేశ్వరుని బోధనలు అనుసరణీయమని ఉరవకొండ గవిమఠ సంస్థానం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవ రాజేంద్రస్వామి, ఉత్తరాధి కారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్ర స్వామి, పాల్తూరు కళ్ళు హోలేమఠం చెన్నవీరశివాచార్యులు అన్నారు. ఉరవకొండ తాలుకా వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో గురువారం ఉరవకొండ పట్టణంలో బసవేశ్వరుని 894వ జయంతి ఉత్సవాలు ఘనంగాజరుగగా వారితోపాటు ఉరవకొండరూరల్ సీఐసయ్యద్‌చిన్నగౌస్, వైఎస్సార్‌సీపీ యువనేత వై.భీమరెడ్డి, వజ్రకరూరు ఎస్ఐ నాగుస్వామి హాజరయ్యారు. ఉదయం స్థానిక ఎదురు బసవన్న గుడిలో ప్రత్యేక పూజల అనంతరం బైక్ ర్యాలీ, బాజా బజంత్రీలు, కళశాలతో మహిళలు ముందు నడవగా ట్రాక్టర్‌లో బసవేశ్వరుని చిత్రపటంతో పట్టణ ప్రధాన వీధుల్లో భారీ ప్రదర్శన కొనసాగింది. అనంతరం స్థానిక వీరశైవ కళ్యాణ మండపంలో జరిగిన సభా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వళన చేసి ముఖ్య అతిధులు ప్రారంభించగా తొలుత జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జరిగిన సభలో పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి, ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి మాట్లాడుతూ లింగాయత ధర్మాన్ని స్థాపించిన బసవేశ్వరుడు మనుషులందరూ ఒక్కటే, కులాలు లేవని, ఆహారం, ఇల్లు,బట్ట,జ్ఞానం, వైద్యం మానవుని కనీస హక్కులని, శివుడే సత్య, నిత్యం శివుడికి రూపంలేదని అన్నారన్నారు. దేహమే దేవాలయమని, శ్రమను మించిన సౌందర్యం లేదని, భక్తికన్నా సత్ప్రవర్తనే ముఖ్యమని బోధించారన్నారు. సమాజంలో కుల వ్యవస్థను వర్ణ బేధాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాదన్నారు. సీఐ సయ్యద్ చిన్నగౌస్ మాట్లాడుతూ వీరశైవులు మంచి మారుపేరని వీరశైవులు నేరాలకు దూరంగా ఉంటారని అన్నారు. ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో కులాలు, మతాలు, వర్గ విభేదాలను విడనాడి అందరూ సోదరభావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన వీరశైవ విద్యార్థులకు సర్టిఫికేట్లు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ రాష్ట్ర నాయకులు పాల్తూరు శశిధర్‌గౌడ్, వీరశైవ సమాజం గౌరవ సలహాదారు దేశాయి గంగాధర్, కార్యదర్శి నిరంజన్‌గౌడ్, సహాయ కార్యదర్శి చీకలగుర్కి బొజ్జప్ప, ఉపాధ్యక్షురాలు మఠం నందిని, కోశాధికారి దేశాయి వీరేష్, గంజికుంట జయేంద్రరెడ్డి, కొనకొండ్ల బసవరాజుస్వామి, రాకెట్ల వీరేష్‌స్వామి, పీసీ ప్యాపిలి సత్యనారాయణ, మోపిడి చంద్రమౌళీ, గంగవరం ప్రసాద్, టీచర్ లోకేష్, జంగమ నాయకులు టీచర్ రుషేంద్ర, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు వేసవి విజ్ఞాన శిక్షణ...

డి.హీరేహాళ్, మే 01 ప్రభాతవార్త:


వేసవి శిక్షణలు ఇస్తున్నగ్రంథాలయ అధికారి ఉషారాణి

మండల కేంద్రంలో శాఖ గ్రంథాలయంలో గురువారం సమ్మర్ క్యాంపు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలను హెచ్.ఉషారాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, వేసవి విజ్ఞాన శిబిరాలు ముఖ్యఉద్దేశమన్నారు. గ్రంథాలయంకు రోజు రావాలని మరియు విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలు తీసుకొని చదువుకోవాలని చెప్పారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాలు విద్యార్థులకు ఆటలాడించడం, విద్యను నేర్పించడం ఉంటుందని, వేసవి విజ్ఞాన శిబిరాల భాగంగా ప్రతి రోజు కూడా ఇక్కడ పుస్తకాలు చదివించడం మరియు ఆటలాడించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలలో విద్యార్థులకు పుస్తక పఠనం కథలు చెప్పడం మరియు గేమ్స్ ఆడడం, డ్యాన్స్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ జన్మదిన వేడుకలు

రాయదుర్గం, మే 01 ప్రభాతవార్త:


సీనియర్ సిటిజన్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

పట్టణానికి చెందిన సీనియర్ సిటిజన్ అనంత రామాచారి జన్మదిన వేడుకలను వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి పట్టణంలోని లక్ష్మబజార్లో నివాసం ఉంటున్న సీనియర్ సిటిజన్ నివాసంలో ఆయన 90వ జన్మదిన వేడుకలను వారు జరిపారు. ఈ సందర్భంగా అజయ్ బేలోడు గ్రామానికి చెందిన పలువురు యవకులు ఈ వేడుకల్లోన్ల పాల్గొని కేక్‌కట్‌చేసి జన్మదిన వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, తాతారెడ్డి, బి.రామాంజి, ఆంజినేయులు, సి.రామాంజినేయులు, తిమ్మరాజులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హీరేహాళ్, మే 01 ప్రభాతవార్త:


నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. గురువారం రాయదుర్గం మండల పరిధిలోని 74ఉడేగోళం సమీపంలో వెలసిన శ్రీ మద్దానేశ్వరస్వామి కళ్యాణమండపంలో జరిగిన వన్నూరమ్మ వారి పిలుపుమేరకు ఆ సంక్షేమ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. కల్యం తిప్పేస్వామి, పరమేశ్వరప్పల ఆహ్వానం మేరకు పెళ్లి కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు వనిత, పురుషోత్తంలను, శివమ్మ ఆనందలను దీవించి వివాహ శుభాకాక్షలు తెలిపారు. అనంతరం ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒక్కటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, కమలాక్షుడు, బోయపాటి ప్రకాష్, సభ్యులు రాయుడు, సిద్దప్ప, తిప్పేస్వామి, వెంకటేశులు, నాగయ్య, హనుమంతు, నరసింహులు, మాజీ ఎంపిటిసి సభ్యులు గుండ్లపల్లి వెంకటేశ్వరులు, మిత్రులు కురుబ కుమారప్ప, పొరాళ్ళ ధనార్జున పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుమ్మఘట్ట రాజు

గుమ్మఘట్ట మే 1 ప్రభాత వార్త

మండల పరిధిలోని గుమ్మఘట్ట మండలానికి చెందిన కె ఎం రాజు వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు రాజు తెలిపారు ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీ లో జిల్లా స్థాయి కేడర్ అవకాశం కల్పించినందుకు పార్టీ కోసం శ్రమించి పనిచేస్తానని పేర్కొన్నారు

# ఘనంగా మేడే దినోత్సవం

కనగానపల్లి మే 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం మేడే దినోత్సవం సందర్భంగా జెండా అవిష్కరణ చేయడం జరిగింది. దిగిగే జిల్లా కమిటి సభ్యులు బత్తల కదిరప్ప, అంగనవాడి యునియన్ మెంబర్లు లక్ష్మీదేవి, రమాదేవి, రమణమ్మ, అమలీ యూనియన్ కార్మికులు నారాయణస్వామి,నాగరాజు, ముత్యాలు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకై రాజీలేని పోరాటాలను కొనసాగిస్తాం...సిఐటియు

డి.హీరేహాళ్, మే 01 ప్రభాతవార్త:


మేడేను జరుపుకుంటున్న సిఐటియు నాయకులు

కార్మికుల హక్కుల సాధనకై ఎర్రజెండా ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలను నిర్వహించేందుకు ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటామని సిఐటియు జిల్లా కమిటి సబ్యులు ఎన్. లోకేష్ అన్నారు. గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం(మే డే)ను పురస్కరించుకొని మండల కేంద్రంలో హమాలీలు, అంగన్వాడీ, ఆటో కార్మికులతో కలిసి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్.లోకేష్ మాట్లాడుతూ ఎనిమిది గంటలు దినం మరియు శ్రామిక వర్గ హక్కులను సాధించడం కోసం పోరాటాలు చేసి ప్రాణాలర్పించిన చికాగో అమరవీరుల త్యాగ దినమే మే డే అని అన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులఉ ప్రాణత్యాగం చేశారని తెలిపారు. వర్గదోపిడి నుండి విముక్తి కోసం తుదివరకు పోరాడడమే మేడే నిజమైన స్ఫూర్తి అని తెలిపారు. ఈ ప్రపంచంలో ఉద్యోగాల కొరకు, జీతాల కొరకు, అలాగే పనిచేసే చోట భద్రత కొరకు అనేక పోరాటలు నేటికి కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమవుతున్న ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ తన అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ సామాన్య పీడిత ప్రజలపై దుర్మార్గంగా దాడి చేస్తూ వారిని బానిసలుగా మార్చాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ అధ్యక్షులు పెద్దన్న, ఉపాధ్యక్షులు లింగన్న, హమాలి సభ్యులు ఓబులేషు, లక్ష్మణ్ణ, గోవిందు, ఎర్రిస్వామి, బొమ్మన్న, నాగరాజు, ఆటో కార్మికులు అంజిని, తమన్న, హనుమంతరెడ్డి, అంగన్వాడీ వర్కర్లు, ఎస్ఎస్ రూప, హరిపబేగం, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

## సిపిఐ కళ్యాణదుర్గంలో ఘనంగా మే డే వేడుకలు

కళ్యాణదుర్గం, మే 1 ప్రభాతవార్త


సిపిఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానా లను తిప్పి కొట్టాల ని సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి గోపాల్ పిలుపు నిచ్చారు. గురువారం కళ్యాణదుర్గం పట్టణంలో టీ సర్కిల్ నందు సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి, మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ 1986లో ఎనిమిది గంటలు పని 8 గంటలు నిద్ర, ఎనిమిది గంటలు వినోదం కోసం కార్మిక వర్గం జరిపిన పోరాటం, హే మార్కెట్లో జరిగిన దమనకాండ నివసిస్తూ నాటి ఉద్యమ స్ఫూర్తిని వెలికి తీస్తూ మేడే ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు జరుపుకుంటారన్నారు. బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని రావడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు . సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కళ్యాణదుర్గం మండల కార్యదర్శి ఆంజనేయులు, పట్టణ సహాయ కార్యదర్శి బడెన్, ఏఐటీయూసీ నాయకులు సల్లావుద్దీన్ సునీల్, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సిపి ట్రేడ్ యూనియన్ కార్మిక అధ్యక్షుడిగా పూర్ణానంద

పుట్టపర్తి, మే 1, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ కార్మిక అధ్యక్షుడిగా పూర్ణానందను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గ అనుబంధ విభాగాల. అధ్యక్షులను ఎంపిక చేసినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ కార్మిక అధ్యక్షుడిగా పుట్టపర్తి మండలం బత్తలపల్లి గ్రామానికి చెందిన పూర్ణానందను నియమించినట్లుగా తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో వైసిపి పార్టీలో చురుగ్గా పని చేస్తూ బీసీ నాయకుడిగా సమాజంలో ప్రభావ వంతంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న పూర్ణానందను నియమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. తనపై నమ్మకంతో తనకు ఇంతటి బాధ్యతను కట్టబెట్టిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, పార్టీకి, ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను శక్తివంచనా లేకుండా నెరవేరుస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## అమరావతికి తరలివెళ్లిన కూటమి శ్రేణులు

అమరాపురం మే 1 ప్రభాతవార్త


సభకు తరలి వెళ్లిన అదృశ్యం

అమరాపురం మండల కేంద్రం నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో నేడు జరిగే అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి అమరాపురం మండలం నుండి ప్రత్యేక బస్సులో కూటమి శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, వాల్మీకి సాధికారిక సభ్యుడు మంజునాథ్ తదితరులు ప్రత్యేక బస్సును తరలించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలానికి 7 ఓహెచ్ ఆర్ ట్యాంకులు మంజూరు

అమరాపురం మే 1ప్రభాతవార్త

అమరాపురం మండలానికి 7 ఓహెచ్ఆర్ ట్యాంకులు మంజూరైనట్లు సంబంధిత కాంట్రాక్టర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలో తెలిపారు. మండలంలోని అమరాపురం, వి అగ్రహారం,ఉదుగూరు, కాచి కుంట ,హేమావతి, నిద్రగట్ట, గౌడనకుంట తదితర గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క ట్యాంకు నిర్మాణమునకు దాదాపు 35 లక్షల దాకా నిధులు మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు

## వైసిపి కల్చరల్ కమిటీ అధ్యక్షులుగా యోగానందచారి

బత్తలపల్లి, మే1 ప్రభాతవార్త


వైసిపి ధర్మవరం నియోజకవర్గ కల్చరల్ అధ్యక్షునిగా ఎన్నికైన యోగానందచారి

వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన వివిధ విభాగాల కమిటీలలో బత్తలపల్లి మండలానికి ప్రాధాన్యత దక్కింది. బత్తలపల్లికి చెందిన వైసిపి నాయకుడు షరాబ్ యోగానందచారిని ధర్మవరం నియోజకవర్గం కల్చరల్ కమిటీ అధ్యక్షునిగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా యోగానందచారి మాట్లాడుతూ ఈ దినం సంతోషకరమైన రోజని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడినప్పటి నుంచి నేటి దాకా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతూనే ఉన్నానన్నారు.కష్టానికి ఫలితం దక్కడం జరిగిందన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ధర్మవరం నియోజకవర్గం కల్చరల్ అధ్యక్షునిగా పదవి దక్కడం సంతోషకరమన్నారు.నాకు కీలకమైన పదవి ఇవ్వడం పార్టీ ఆదేశానికి విధేయుడుగా ఉంటానని ప్రకటించారు.నా కష్టాన్ని గుర్తించి పార్టీలో మహోన్నతమైన గుర్తింపు కల్పించినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి,ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు తోటి స్నేహితులు,సహచరులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పదవి స్వార్థానికి, స్వలాభానికి పార్టీ పదవిని ఉపయోగించనని మనస్ఫూర్తిగా చెప్ప రేపటి రోజు నుంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం, ధర్మవరం శాసనసభ్యులుగా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని గెలిపించేదాకా నా వంతు పోరాడుతానని పేర్కొన్నారు.

## రాజధాని నిర్మాణ భూమి పూజకి తరలిన నాయకులు

బత్తలపల్లి, మే 1 ప్రభాతవార్త


విజయవాడకు తరలి వెళ్తున్న నాయకులు అధికారులు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణం భూమి పూజకు మండలం నుండి టిడిపి,బిజెపి, జనసేన పార్టీల నాయకులతో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు తరలి వెళ్లారు. శుక్రవారం అమరావతి రాజధాని నిర్మాణానికి భూమి పూజ చేయడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్న కార్యక్రమంలో పాల్పంచుకోవడానికి మండలం నుండి కూటమి పార్టీలకు చెందిన నాయకులు అధికారులు గురువారం సాయంకాలం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో తరలివెళ్లారు.

## మే డే నాడు బర్త్ డే కానుక గా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు

**- గోరంట్ల మేజర్ పంచాయతీ లోని 55 మంది కార్మికులకు కొత్త బట్టలు స్వీట్లు పంపిణీ - కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో నరేంద్ర కుమార్, స్థానిక సర్పంచ్ సరోజ నాగే నాయక్.**

గోరంట్ల మే 1 ప్రభాత వార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో


కార్మికులకు బట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మే డే వేడుకల నాడే తన పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయం చెందిన దాదాపు 55 మంది పార్టీల కార్మికులకు బర్త్ డే కానుకగా బట్టలు పంపిణీ చేసి కార్మికులపై ఉన్న మమకారాన్ని చాటుకున్నాడు తెలుగుదేశం పార్టీ నేత మనసముద్రం సర్పంచ్ సువర్ణఅశ్వర్ధరెడ్డి.గోరంట్ల పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో గురువారం కార్మికులదినోత్సవం సందర్భంగా మండల తెలుగుదేశంపార్టీ నాయకులు అశ్వర్థరెడ్డి పుట్టినరోజులు వేడుకలనుఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఈ కార్యక్రమాలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మేజర్ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, టిడిపి జిల్లాకార్యదర్శి కొత్తపల్లినరసింహులు, మైనార్టీనేత ఉమర్‌ఖాన్, మల్లా పల్లిఫిరోజ్, మల్లాపల్లి నాగేంద్ర, బిజెపిమండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, జనసేనపార్టీ మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు నీలకంటారెడ్డి, నరేంద్ర రాయల్ పాల్గొని అశ్వర్ద రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో నరేంద్ర కుమార్, దాత అశ్వర్ద రెడ్డి చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు బట్టలు,స్వీట్లు అందజేసి కార్మికదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు ప్రత్యేకంగా తయారు చేయించిన బర్త్ డే కేకును కట్ చేసి అశ్వర్థ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మనోహర్, మూర్తి, కురుబ మల్లికార్జున, వెంకట రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

అమరాపురం మే 1ప్రభాతవార్త


జన్మదిన వేడుకల దృశ్యం

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ జన్మదిన వేడుకలను గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ గణేష్, మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి, మాజీ టిడిపి మండల కన్వీనర్ శివరుద్రప్ప, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చన్నప్ప , డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, స్టూడియో హనుమంతు పట్టణ టిడిపి అధ్యక్షుడు నాగరాజు, యువ నాయకులు అగ్రహారం నవీన్ ,మద్దనకుంట రఘు ,నాగోనపల్లి మంజునాథ్, నిరంజన్ ,విరుపసముద్రం మంజునాథ్, డీలర్లు నాగరాజ్,చెరువు సంఘం అధ్యక్షులు గురుసిద్ధప్ప, నిద్ర గట్ట హనుమంతరాయ,శకునప్ప, తిప్పేస్వామితదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

బత్తలపల్లి, మే 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని హమాలి యూనియన్ ఆఫీస్ వద్ద ఏఐటియుసి, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేశు ఆధ్వర్యంలో మేడే ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, శుభాకాంక్షలు తెలియజేశారు.. గురువారం ధర్మవరం నియోజక వర్గం సిపిఐ కార్యదర్శి మునుగు మధు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజక వర్గం సిపిఐ కార్యదర్శి మునుగు మధు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుళ్లాయప్ప, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బత్తల నాగభూషణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గోగుల సన్నపెద్దన్న, వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి రామాంజనేయులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సాకే రామక్రిష్ణా, హమాలి యూనియన్ మేస్త్రి మండల నరసింహులు, రైతు సంఘం మండల అధ్యక్షుడు సాకే సత్తెప్ప, హమాలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే లో కదం తొక్కిన కార్మిక సంఘాలు

**గోరంట్ల లో సీఐటీయూ , వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**

గోరంట్ల మే 01 ప్రభాత వార్త


కార్మిక దినోత్సవం లో పాల్గొన్న కార్మికులు.

గోరంట్ల మండలంలోని పాలసముద్రం క్రాస్ వద్ద సిపిఎం కాలనీ నందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కాలనీవాసి ఆంజనేయులు పూజాకార్యక్రమాలతో ప్రారంభించి ఇళ్లస్థలాల సాధన కమిటీ సభ్యులు అచ్చమ్మ, వెంకట లక్ష్మమ్మ ఇరువురు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత మాట్లాడుతూ కార్మికులు బానిసత్వ విముక్తి, కార్మికహక్కుల సాధనకోసం జరిగిన సమరశీల పోరాటంలో కార్మికులు కార్మిక నాయకులు తృణప్రాయంగా ప్రాణాలర్పించి స్ఫూర్తిదాయకమైన పోరాటం నిర్వహించారు. వారి త్యాగాల ఫలితం నేడు కార్మికుల హక్కులు, చట్టాలు, కనీస వేతనాలు, 8 గంటల పని విధానం. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి , 8 గంటల పని విధానాన్ని కనుమరుగు చేస్తూ కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయి. అందులో భాగమే 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం, రైతుల పంటలకు కనీసం మద్దతుధర ఇవ్వకపోవడం, గ్రామీణ వ్యవసాయకూలీలకు చేతనిండా పని ఇవ్వకపోవడంవంటి ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వాల అవలంబిస్తున్నాయి. నేటి కార్మిక వర్గ శ్రమజీవులు, కర్షకులు కార్మిక చట్టాలు హక్కుల రక్షణకోసం మేడే స్ఫూర్తితో మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త గ్రామీణబంద్‌లో ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బస్టాండ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాబాజాన్, మహబూబ్ బాషాల అధ్యక్షతన సీఐటీయూ పతాకావిష్కరణ ముద్దల వెంకటరమణ అప్ప చేశారు ముఖ్య అతిథిగా పాల్గొన్న భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు మాట్లాడుతూ మేడే అనేది కార్మికులకు పండుగ వాతావరణం హక్కుల సాధనకు దీక్ష బూనిన రోజని కొనియాడారు. ఇంకా గ్రామ పంచాయతీ కార్మికులు పంచాయతీ కాంప్లెక్స్ నందు సుధాకర్ అధ్యక్షతన పంచాయతీ కార్మికులు నారాయణ, లింగప్ప గార్ల్ల్యు పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత మాట్లాడుతూ ఎంతోమంది కార్మికులు నాయకులు త్యాగాల ఫలితంగా సాధించిన కార్మికుల హక్కుల, చట్టాలను కార్మికుల సంఘటితంగా రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఏ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు అంజలి, నంజుండప్ప, బాబా, భాస్కర్, రత్నమ్మ, ప్యారీమా, వెంకటమ్మ, రామాంజినమ్మ, గంగమ్మ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ ఆర్డీటీ..సేవ్ ఎడ్యుకేషన్

**-ఉరవకొండలో ఎస్ఎఫ్ఐ నిరసన**


సేవ్ ఆర్డీటీ సేవ్ ఎడ్యుకేషన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త

సేవ్ ఆర్డీటీ, సేవ్ ఎడ్యుకేషన్ అంటూ ఎస్ఎఫ్ఐ గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలవద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నందు మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ విదేశీ విరాళాలు సమకూర్చుకోవడానికి వీలుగా ఎఫ్‌సీఆర్ఎల్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన, అత్యంత కరువు పీడిత అనంతపురం జిల్లాలో 1969లో విన్సెంట్ ఫెర్రర్ ఆర్డీటీ సంస్థను స్థాపించి ప్రభుత్వాలు సైతం చేచలేనంతగా విద్య, వైద్యంలో జిల్లా ప్రజలకు వెన్నుదన్నుగా ఉన్నారన్నారు. ఆర్డీటీ సెట్ ఇతర పరీక్షల ద్వారా అణగారిన, వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తూ ఎందరినో డాక్టర్లు, ఇంజనీర్లు ఇతరత్రా ఉద్యోగులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఎల్‌ను దాదాపు రెండు సంవత్సరాలుగా పునరుద్ధరించకపోవడంతో విరాళాల సేకరణ కష్టతరంగా మారి ఈ ఏడాది ఆర్డీటీ సెట్ సైతం రద్దు అయిందన్నారు. పేదలకు, విద్యార్థులకు నష్టం కలిగించే చర్యలను కేంద్రం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తరుణ్, నాయకులు ఎర్రిస్వామి, విజయ్, అనీల్, కృష్ణ, వంశీ, శివ, అశోక్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వేసవి ఉచిత క్రీడా శిక్షణా శిబిరాలు

**-ఈనెల 31 వరకు కొనసాగనున్న శిక్షణ**

ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త


బాస్కెల్‌బాల్ క్రీడాంశంలో చిన్నపిల్లలకు శిక్షణ ఇస్తున్న దృశ్యాలు



పట్టణంలోని ఎన్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వేసవి ఉచిత క్రీడా శిక్షణా శిబిరాలు గురువారం ప్రారంభమయ్యాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ (డీఎస్ఏ) సహకారంతో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాల్లో బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నీస్ క్రీడాంశాల్లో 30 రోజులపాటు ఉచిత శిక్షణ కొనసాగనుంది. ఈ సందర్భంగా సీనియర్ క్రీడాకారులు జయకృష్ణ, సురేష్, దేవీప్రసాద్, ఉమర్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుండి 6.30 గంటల వరకు అనుభజ్ఞులైన శిక్షకులతో శిక్షణ కొనసాగుతుందని ఆయా క్రీడలపట్ల ఆసక్తిగల పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన చిన్నపిల్లలు పేర్లు నమోదు చేసుకొని శిక్షణ పొందవచ్చన్నారు. తొలిరోజు శిక్షణా కార్యక్రమానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి పదుల సంఖ్యలో పిల్లలు హాజరయ్యారు.

## చట్టాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా నడుచుకోండి

**-న్యాయ విజ్ఞాన సదస్సులో జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి, సీఐ బి.మహానంది**

ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి. చిత్రంలో యుపీఎస్ సీఐ బి.మహానంది

చట్టాలపై అవగాహన కలిగివుండి అందుకు అనుగుణంగా నడుచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జీ దుర్గా కళ్యాణి అన్నారు. పట్టణంలోని మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో గురువారం మేడే సందర్భంగా యుపీఎస్ సీఐ బి.మహానందితో కలిసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లందరూ లైసెన్సులు కలిగి ఉండాలని లేని వారు దరఖాస్తు చేసుకొని వాటిని పొందాలన్నారు. రోడ్డు నిబంధనలను పాటించాలని పరిమితికి మించి ప్రయాణీకులతో, మద్యం సేవించి, అతివేగంగా ఆటోలు నడపవద్దని తద్వారా ప్రమాదాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు.

## నాటుసారా, అక్రమ మద్యంపై పటిష్ట నిఘా ఉంచండి

**-ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య**

ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త


ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీచేసి సిబ్బందితో మాట్లాడుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య

నాటుసారా, అక్రమ మద్యం నియంత్రణకు పటిష్ట నిఘా కొనసాగించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య ఆదేశించారు. గురువారం ఆయన ఉరవకొండలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను జిల్లా ఎక్సైజ్ అధికారి రామ్మోహన్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీ నాగమద్దయ్య మాట్లాడుతూ నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటుసారా తయారీ, విక్రయాలను పూర్తిగా అరికట్టాలన్నారు. సరిహద్దు ప్రాంతాలపై నిఘా పెంచి కర్నాటక ప్రాంతం నుంచి అక్రమ మద్యం జిల్లాలోకి ప్రవేశించకుండా, విక్రయాలు జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జయనాధరెడ్డి, ఉరవకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, సబ్ ఇన్‌స్పెక్టర్ పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వైకాపా బిసి సెల్అధ్యక్షుడు శివకుమార్

అమరాపురం మే 1ప్రభాతవార్త


బిసి సెల్ అధ్యక్షుడు

మడకశిర నియోజకవర్గ వైకాపాబిసి సెల్ అధ్యక్షుడుగా అమరాపురం మండలానికి చెందిన శివకుమార్ నుపార్టీ అధిష్టానం ఎంపిక చేసినట్లు ప్రకటించింది.పార్టీ అదినాయకత్వం తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని,వైకాపాపార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు కార్యకర్తలు శివన్నకు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉష్కశ్రీ చరణ్ కు, నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరల కృప్పకు మాజీమంత్రి నరసే గౌడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మేడే దినోత్సవానికి కార్మికులకు సెలవు ఇవ్వని అధికారులు

కనగానపల్లి మే 1 ప్రభాతవార్త

మేడే దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులందరూ మేడే దినోత్సవాన్ని పెద్ద పండుగ లా జరుపుకోవడం మనకు తెలిసిన విషయమే కానీ మండల కేంద్రంలోని పంచాయితీ పారుశుధ్య కార్మికులు గురువారం మేడే దినోత్సవం సందర్భంగా కార్మికులకు సెలవు ఉంటుంది. కానీ అధికారులు ఆదేశాలు చేశారో ఏమో గాని పంచాయతీ కార్మికులు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించారు. గ్రామంలో పండగలు కూడా పక్కన పెట్టి గ్రామ పరిశుభ్రతకు పాటుపడే పంచాయతీ కార్మికులు మేడే దినోత్సవం కు అధికారులు సెలవు ఇవ్వకపోవడం చాలా అన్యాయమని గ్రామస్తులు చర్చించుకోవడం జరిగింది.



చెత్తను తీసుకెళుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎల్ఈడీ విజన్ చార్ట్ ఏర్పాటు

**-అంధత్వ పరీక్షలకు ఉపయోగకరమన్న వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి**

ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త


ఎల్ఈడీ విజన్ చార్ట్‌వద్ద ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ వెంకటస్వామిచౌదరి, ఆప్తమాలజిస్టు డాక్టర్ రాజేష్


ఎల్ఈడీ విజన్ చార్ట్

పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలోని గురువారం కంటి పరీక్షల గదిలో నూతనంగా ఎల్ఈడీ విజన్ చార్ట్ ఏర్పాటైంది. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధి కారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి మాట్లాడుతూ ఎల్ఈడీ విజన్ చార్ట్ అనేది కందిచూపు తీక్షణతను, వర్ణ అంధత్వాన్ని కొలవడానికి ఉపయోగపడే ఒక డిజిటల్ సాధనమన్నారు. ఈ ఎల్ఈడీ చార్ట్‌లో వివిధ రకాలు చదరపు, సర్కిల్, ఇతర రకాల చార్ట్‌లు ఉంటాయన్నారు. ఇందులో వివిధపరిణామాలలో అక్షరాలు ఉంటాయని ఇది సమీప దృష్టిని కొలవడానికి ఉపయోగపడుతుందన్నారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికిగల దృష్టిలోపాన్ని గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించడానికి ఎల్ఈడీ విజన్ చార్ట్ ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు డాక్టర్ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు ఉద్ధృతం చేద్దాం

**-మేడే ఉత్సవాల్లో సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు**

**-ఉరవకొండలో పార్టీ కార్యాలయంవద్ద జండా ఆవిష్కరణ, ర్యాలీ**

ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త


ఉరవకొండ సీపీఎం కార్యాలయంవద్ద జరిగిన మే డే ఉత్సవాల దృశ్యం

అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉద్ధృతంచేసి నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిద్దామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.క్రిష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, జిల్లా నాయకులు పెద్దముష్టూరు వెంకటేష్, రైతు సంఘం నాయకులు బి.జ్ఞానమూర్తి తదితరులు అన్నారు. మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉరవకొండ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ జండా ఆవిష్కరణచేసిన అనంతరం ప్రైవేటు బస్టాండ్‌లోని హమాలీ యూనియన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడేను పండుగలా కాకుండా దీక్షా దినంగా జరుపాలని, మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల, కార్పొరేట్, మతోన్మాదుల దోపిడి, దాడులు, అణచివేతలు, వివక్షలకు వ్యతిరేఖంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి, వర్గ పోరాటాలను ఉద్ధృతం చేయాలని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలోని హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించి జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిద్దప్ప, రవి, వీరాంజినేయులు, గ్రామ పంచాయతీ కార్మికులు లేపాక్షి, రవి, రామాంజినమ్మ, రంగమ్మ, హమాలీ యూనియన్ నాయకులు గోపాల్, రామకృష్ణ, నాగేంద్ర, కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.

## 8 గంటల పనిని కాపాడుకోవడమే నేటి మేడే కర్తవ్యం

**సిఐటియు జండా ఆవిష్కరణ**

కొత్తచెరువు మే 01 ప్రభాతవార్త.


మే డే సందర్భంగా సిఐటియు జండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భగా దిగిగే ఆధ్వర్యంలో కొత్తచెరువులో అన్ని రంగాల ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.



సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ర్యాలీ అనంతరం పుట్టపర్తి రోడ్డు లోని టీటీడీ కల్యాణమండపం దగ్గర దిగిగే జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ జిల్లా కమిటీ అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లాడుతూ 8 గంటల పనికై పోరాడి అమరులైన వారి స్ఫూర్తిని కొనసాగించడానికి దీక్షా దినంగా నిర్వహించుకునే మేడేకి ఈ దఫా ప్రత్యేకత ఉంది. ఏ పని గంటల కోసం బలిదానాలు జరిగాయో, ఎందుకోసం ప్రపంచమంతా అట్టుడికిపోయిందో... తిరిగి నాటి పరిస్థితులను మన దేశంలో సృష్టించడానికి పాలకులు. 8 గంటల పని విధానం రద్దుచేసి రోజుకు 12 గంటల నుంచి 15 గంటల పనిని చట్టబద్ధం చేయడానికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూనుకొంది అని అన్నారు. అందులో భాగంగా కార్మిక చట్టాలను హరించి లేబర్ కోడ్ల అమలును ఈ ఏడాది నుంచి అమల్లోకి తేవడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కావున ఈ పరిస్థితిని అర్థంచేసుకొని అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. CITU జిల్లా నాయకులు బ్యాళ్ల అంజి మాట్లాడుతూ పని గంటల పెంపును, లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టాలని జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి అని తెలిపారు. పనిగంటలు పెంచడం వల్ల కార్మికుల సమర్థత, నాణ్యత దెబ్బతింటాయని, దేహానికి విశ్రాంతి తప్పనిసరి అని స్వామినాథన్ కూడా ఇదివరకే చెప్పారన్నారు. కావున ఇప్పటికైనా ఇలాంటి నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అంకె ముత్యాలప్ప యుటిఎఫ్. జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ సహకార సంఘం సొసైటీ నాయకులు ఆంజనేయులు భవన నిర్మాణ కార్మిక నాయకులు లక్ష్మన్న, నాగరాజు,పెద్దన్న,కేశవ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు షర్మిల, ఆటో యూనియన్ నాయకులు రామంజి, మారెప్ప, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే.

బ్రహ్మసముద్రం మే 1 ప్రభాతవార్త

కార్మిక దినోత్సవంలో బాగంగా మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు కలసి బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం ఎర్ర జెండాలు పట్టుకొని సిఐటియు జిందాబాద్ కార్మిక ఐక్యత వర్ధిల్లాలి కార్మిక శక్తిజిందా బాద్ అని నినాదాలు చేసి కార్మిక దినోత్సవం నిర్వహించారు.

04ATP01_04ATP01.qxd 01-05-2025 PM 11:20 Page 1



# కార్మికులతో కలసి మే డే జరుపుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మే 01, ప్రభాతవా ర్త

ప్రతి కార్మికుని శ్రమతోనే ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న పోలవరం, అమరావతి రాజధాని, హైకోర్టు నిర్మాణాలు జరుగుతున్నాయని ఇది కార్మికుల శ్రమ ఫలితమే అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని కార్మికులు మరియు కార్మిక ఉద్యమం యొక్క చారిత్రక పోరాటాలు మరియు విజయాలను గుర్తుచేసుకునే రోజు మే డే అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా మున్సిపల్ కార్మికులు, ఆటో కార్మికులతో కలసి మే డే వేడుకలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఘనంగా నిర్వహించారు. మే డే సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. అక్కడే కార్మికులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి కార్మికులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ హక్కులు, పనికి తగ్గ సమాన వేతనాల కోసం పోరాటం చేసి సాధించుకున్న రోజు అని కొనియాడారు. సత్యసాయి జిల్లాలోని కార్మికులందరికీ, వారి కృషి మరియు వారి సేవలకు నా అభినందనలు తెలియజేస్తున్నానరు. మేడే అనేది కార్మికుల పట్ల గౌరవం మరియు వారి హక్కుల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, పుట్టపర్తి పట్టణ టిడిపి కన్వీనర్ రామాం జనేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ బీసీ గంగన్న, బెస్త చలపతి, టిడిపి యువ నాయకులు రామారావు కౌన్సిలర్ లక్ష్మీపతి ,టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ ,గంగాధర్ నాయుడు, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, జయ ప్రకాష్, కూటమి పార్టీ నాయకులు, మున్సిపల్ కార్మికులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# డాక్టర్ బి.ఎస్.రావు స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్
## - అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

అనంతపురం న్యూటౌన్, మే 1 ప్రభాతవార్త

ఏప్రిల్ నెల 29 మరియు 30 వ తేదీలలో విజయవాడలోని గోశాలలో జరిగిన డాక్టర్ బి.ఎస్.రావు స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్లో శ్రీ చైతన్య అనంతపురం జోన్ విద్యార్థులు పలు క్రీడలలో రాణించి ట్రోఫీని కైవసం చేసుకున్నారని ఆ సంస్థల అనంతపురం జోన్ ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి గారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఎస్.రావు జోనల్ స్పోర్ట్స్ మీటింగ్ అనంతపురంలో నిర్వహించి అందులో రాష్ట్రస్థాయికి ఎంపికైనటువంటి విద్యార్థులను విజయవాడలోని శ్రీ చైతన్య గోశాలకు పంపించడం జరిగిందని, అక్కడికి రాష్ట్రంలోని నలుమూలల నుంచి వచ్చినటువంటి విద్యార్థులందరూ ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారని అన్నారు. ఇందులో మన అనంతపురం జోన్ నుంచి వెళ్ళినటువంటి విద్యార్థులు షటిల్ బ్యాడ్మింటన్ జూనియర్ బాయ్స్ విభాగంలో గుంతకల్లు బ్రాంచ్కి చెందినటువంటి ఆరవ తరగతి విద్యా ర్థి దేవేష్ యాదవ్ విన్నర్ గాను, జూనియర్ త్రోబాల్ గర్ల్స్ విభాగంలో అనంతపురం పట్టణానికి చెందిన బాలికలు విన్నర్స్ గా గెలుపొందారని అన్నారు. విజేతలను ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి గారు పుష్ప గుచ్ఛాలతో అభినందించి ఇంతటి ఘన విజయానికి కారకులైన టువంటి పీఈటీ లను ప్రత్యేకంగా అభి నందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు శ్రీ చైతన్య మేనేజ్మెంట్ నుంచి ఇచ్చినటువంటి అత్యున్నత ప్రమాణాలతో కూడిన ప్రాక్టీస్ అనంతపురం జోనల్ పిఈటి విజయ్, అన్ని బ్రాంచుల అనుభవంతో కూడిన పిఈటిల ఆధ్వర్యంలో లభించడం వల్లనే పిల్లలు ఇంతటి ఘన విజయాన్ని సాధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, డీన్లు, పీఈటీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


స్పోర్ట్ మీట్లో పాల్గొన్న విద్యార్థులు

# ఆంధ్రప్రదేశ్లో తొలిసారిగా ఇస్రో అనుబంధ అంతరిక్ష ప్రయోగశాల - ది ట్రెల్లిస్ స్కూల్

అనంతపురం న్యూటౌన్, మే 1 ప్రభాతవార్త

అనంతపురంలోని "ది ట్రెల్లిస్ స్కూల్", అత్యాధునిక ఇస్రో అనుబంధ అంతరిక్ష ప్రయోగశాలను ప్రారంభించడంతో అంతరిక్ష విద్య, పరిశోధనలను ప్రోత్సహించడంలో గణనీయమైన ముందడుగు వేసింది. ఈ మార్గదర్శక ప్రయోగశాల ఆంధ్రప్రదేశ్లో అంతరిక్ష పరిశోధన, అభ్యాసంలో కొత్త యుగాన్ని సూచిస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్లోనే మొట్టమొదటి ఇస్రో అనుబంధ అంతరిక్ష ప్రయోగశాల కావటం గమనార్హం. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "స్పేస్ అప్లికేషన్ సెంటర్" ఎస్ఎసి ఇస్రో అహ్మదాబాద్ డైరెక్టర్ డాక్టర్ నీలేష్ ఎం దేశాయ్ హాజరయ్యారు. అంతరిక్ష పరిశోధన యొక్క ప్రాముఖ్యత, దాని అనువర్తనాలపై ఆయన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. డాక్టర్ దేశాయ్ నాయకత్వంలో, ఎస్ఎసి ఇస్రో "చంద్రయాన్ 3" ఉపగ్రహ ప్రయోగంలో కీలక పాత్ర పోషించింది. స్పేస్ ల్యాబ్ ప్రారంభోత్సవంతో పాటు, "ది ట్రెల్లిస్ స్కూల్" వార్షిక దినోత్సవం "కోరస్25" జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఆకర్షణీయమైన ప్రదర్శనల ద్వారా విద్యార్థుల అసాధారణ ప్రతిభను ప్రదర్శించింది. డాక్టర్ దేశాయ్ ముఖ్యోపన్యాసం విద్యార్థులు స్టెమ్ రంగాలలో కెరీర్లను కొనసాగించడానికి, అంతరిక్ష పరిశోధనలో విస్తృత అవకాశా లను అన్వేషించడానికి ప్రేరణని చ్చిం ది. ఈ సందర్భంగా ట్రెల్లిస్ విద్యార్థులతో తన నైపుణ్యాన్ని పంచుకున్నందుకు డాక్టర్ నీలేష్ ఎం. దేశాయ్కు చైర్మన్ శ్రీకాంత్ వద్దా హృదయపూర్వక కృతజ్ఞత లు తెలిపారు. వ్యోమిక స్పేస్ అకాడమీతో భాగస్వామ్యం ద్వారా ఇస్రోతో అనుసంధానం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యం మా విద్యార్థులు వివిధ రంగాలలో రాణించడానికి వినూత్న విద్య, అవకాశాలను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుందని పెర్కొన్నారు.

# ఎన్సీసీ గ్రూప్ కమాండర్ విద్యార్థులతో పరస్పర సంభాషణ

అనంతపురం న్యూటౌన్, మే 1 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ కలశాల (స్వయం ప్రతి పత్తి) ప్రిన్సిపాల్ డాక్టర్ పిపద్మశ్రీ అధ్యక్షతన ఎన్సీసీ గ్రూప్ కమాండర్ విద్యార్థులతో నిర్వహించిన పరస్పర సంభాషణ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా కర్నూలు ఎన్సిసి గ్రూప్ కమాండర్ ఎన్సిసి క్యాడెట్స్తో కల్నల్ అలోక్ త్రిపాఠి ఎన్సిసి క్యాడెట్లతో ముఖాముఖి ముచ్చటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఎన్సీసీ విలువలు క్రమశిక్షణ, నాయకత్వం, జాతీయ సేవపై తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వివిధ ఎన్సీసీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం, సమాజ సేవ, అడ్వెంచర్ శిక్షణ, జాతీయ సమైక్యత శిబిరాల్లో పాల్గొనినందుకు క్యాడెట్లను ప్రశంసించారు. ఈ కార్యక్రమం చివర్లో కల్నల్ ఎల్డి రోడ్రిగ్జ్ ఆఫీసర్ కమాండింగ్, 6(ఆంధ్రా) బాలికలు, బెటాలియన్, ఎన్సిసి, అనంతపురం, కల్నాల్ ఎంఎస్ కులకర్ణి, ఆఫీసర్ కమాండింగ్, 6(ఆంధ్రా) బెటాలియన్, ఎన్సిసి, అనంతపురం పాల్గొని తమ సందేశాన్ని క్యాడెట్లు పంచుకున్నారు. కలశాలలో పని చేయిస్తున్న ఎన్సిసి అధికారులైన డాక్టర్ ఎం.రామాంజనేయులు, జి.చిన్న వెంకటమ్మ పాల్గొని వారి సందేశాన్ని ఎన్సిసి క్యాడెట్స్తో పంచుకున్నారు. అలాగే డాక్టర్ హెచ్. సహదేవుడు, కలశాల వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ ఇఎస్ అహ్మద్, ఆంగ్ల అధ్యా పకుడు, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమని విజయవంతం చేయటం జరిగింది.


ఎన్సిసి విద్యార్థులు

# ఘనంగా మేడే దినోత్సవం
## - నిరంతర శ్రమతోనే దేశ అభివృద్ధి సాధ్యం - సిపిఎం జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు

రాప్తాడు, మే 1 ప్రభాతవార్త

రాప్తాడు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం లక్ష్మన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజనేయులు మాట్లాడుతూ..నిరంతర శ్రమతోనే దేశాభివృద్ధి సాధ్యమని అన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పోరాటానికి సన్నద్ధం కావాలి, కార్మిక వర్గం అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మార్పు చేయడానికి బీజేపీ మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని దుయ్యి బట్టారు. 44 కార్మిక చట్టాలను 04 లేబర్ కోడ్లుగా కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గపు చర్యని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 48 కోట్లు మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికవర్గాన్ని దగా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మిక వర్గం పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బ్రహ్మయ్య, హమాలీలు సుబ్బారావు, మల్లేష్, మధు, ప్రకాష్, నారాయణస్వామి, అమర తదితరులు పాల్గొన్నారు.


కార్మిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# మే డే స్ఫూర్తితో మన ఊరి బడిని కాపాడుకుందాం
## - యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య

అనంతపురం న్యూటౌన్, మే 1 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడం కోసం మన ఊరి బడిని కాపాడుకుందామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య పిలుపునిచ్చారు. మే డే కార్యక్రమాన్ని స్థానిక యుటిఎఫ్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాకమునకు 117 జీవోను రద్దు చేసి పాఠశాలను పరిరక్షిస్తామని చెప్పిన వారు ప్రస్తుతం మోడల్ ప్రాథమిక పాఠశాలల పేరుతో ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసి పాఠశా లల సంఖ్యను తగ్గించడం సరైన చర్య కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, నాగేంద్ర, కోటేశ్వరప్ప, వేణు గోపాల్రెడ్డి, నాయకులు రమేష్, జిలాన్ భాషా, వెంకట రాముడు, వీరేశ్వరాచారి, ముసలప్ప, ఆదిశేషయ్య, పవన్ కుమార్, శేషప్ప తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గోవిందరాజులు ,లింగమయ్య

# వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
## - ఇటీవల దారుణహత్యకు గురైన టీడీపీ అధికార ప్రతినిధి వీరయ్య చౌదరి
## - స్థానిక ఎమ్మెల్యేతో కలిసి వీరయ్య చౌదరి ఇంటికి వెళ్లిన సునీత

రాప్తాడు, మే 1 ప్రభాతవార్త

వారం రోజుల క్రితం దారుణ హత్యకు గురైన టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ వీరయ్య చౌద రి కుటుంబాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. ప్రకాశం జిల్లా సం తనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ముప్పవరపు వీరయ్య చౌదరిని వారం రోజుల క్రితం కొందరు వ్యక్తులు దారుణంగా పొడిచి చంపారు. ఈనేపథ్యంలో గురువారం పరిటాల సునీత సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజ యకు మార్ ఇతర నాయకులతో కలసి వీరయ్య చౌదరి ఇంటికి వెళ్లారు. అక్కడ వీరయ్య చౌదరి చిత్ర పటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలి యజేశారు. వీరయ్య చౌదరి కుటుంబం తెలుగుదేశం పార్టీకి ఎంతో చేసిందని కచ్చితంగా ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉం టుందన్నారు. అలాగే ఈ దారుణానికి పాల్పడిన వారిని ప్రభుత్వం వదిలి పె ట్టదని.. కచ్చితంగా వారికి తగిన శిక్ష పడుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.


వీరయ్య చౌదరి చిత్రపటానికి నివాళు లు అర్పిస్తున్న పరిటాల సునీత


వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న సునీత

# శ్రీ అక్కమ్మగార్ల పరుషకు విరాళం

బుక్కరాయసముద్రం, మే 1 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రోటరీపురం గ్రామంలో ఈ నెల 11వ తేది జరుగనున్న శ్రీ సనగొ ండ అక్కమ్మగార్ల పరుషకు అనంత పురం తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్బాబు పరుష నిర్వహకులకు రూ,25000 వేలరూపాయాలను విరాళంగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగ రోటరీపురం గ్రామ ప్రజలు, భక్తులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.


విరాళం అందిస్తున్న శ్రీదర్బాబు

# ఆర్డిటికి అండగా ఉంటాం
## - ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ

అనంతపురం న్యూటౌన్, మే 1 ప్రభాతవార్త

అనంతపురం ఆర్డిటి సంస్థ ఎదుర్కొంటున్న ఎఫ్సిఆర్ఎ పునరుద్ధరణ సమస్యను ఎమ్మా ర్పి ఎస్ అధినేత మంద కృష్ణమా దిగ గారి దృష్టికి తీసుకెళ్ళ డం జరి గింది. గతంలోనే ఈ సమ స్యపై అనంతపురంలోని ఆర్డిటి ప్రధాన కార్యాలయంలో సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ గారితో గంటపాటు మంద కృష్ణమాదిగ గారు చర్చించారు. ఇటీవల సంస్థ కార్యక లాపాలు కూడా నిలిచిపోయే విధంగా ఏర్పడిన పరిస్థి తిని, జిల్లా ప్రజల ఆకాంక్షను మంద కృష్ణ మాదిగ గారికి వివరించడం జరిగి ంది. ఇందుకు మంద కృష్ణ మాదిగ గారు స్పంచించి..కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి వీలైనంత త్వరగా సమస్యను తీసుకెళ్తామని తెలి పారు. ఆర్డిటి సేవలు యథాతథంగా కొనసాగవిధంగా, పేద ప్రజలకు ఆర్డిటి సేవలు అందేవిధంగా తప్పకుండా నావంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. త్వర లోనే ప్రత్యక్షంగా ఆర్డిటి సందర్శిస్తానని మంద కృష్ణమాదిగ తెలిపారు.


మాంఛో ఫెర్రర్తో మందకృష్ణ మాదిగ

## దేవినేని ఉమా మహేశ్వరరావు కుమారుని వివాహ రిసెప్షన్కు హాజరైన పరిటాల సునీత

అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో

విజయవాడలో జరిగిన మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమా మహేశ్వర్ రావు కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత హాజరయ్యారు.


నూతన వధువరులతో ఎమ్మెల్యే పరిటాల సున్టీత

# గుమ్మేపల్లిలో పింఛన్ల పంపిణీ

.శింగనమల, మే 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామ పంచాయితీలో గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సూచనల మేరకు జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, పంచాయితీ సర్పంచ దేగల లలితమ్మ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యద ర్శి నాగరాజు, నవీన్, టిడిపి నాయకులు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.


పింఛన్లను పంపిణీ చేస్తున్న దేగల కృష్ణమూర్తి

# రాయితీపై రైతు సంఘానికి డ్రోన్
## - ఏఓ అన్వేష్కుమార్

శింగనమల, మే 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని రైతు సంఘాలకు 80 శాతం సబ్సి డిపై డ్రోన్ మంజూరు చేయను న్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఒక గ్రామంలో ఐదు లేదా ఆరు మంది రైతులు సంఘంగా ఏర్పడి సంఘంలోని ఒక సభ్యుడు డ్రోన్ పైలెట్గా ఉంటారు. ఈ సంఘం తరుపున 5 లక్షలు బ్యాంక్ లోన్ తీసుకోవాలని, మిగిలిన ఐదు లక్షలు కలిపి మొత్తం 10 లక్షలు చెల్లించిన యెడల వారికి డ్రోన్ మంజూరు చేయబడుతుందని, ఈ డ్రోన్ బ్యాటరీల సహాయంతో పని చేస్తుందన్నారు. డ్రోన్ పైలెట్గా ఉండదలచిన వ్యక్తి ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉండాలి, పైలెట్కు 10 రోజులు శిక్షణ ఇస్తారని తెలిపారు. కిసాన్ డ్రోన్ పొందిన సంఘం బాడుగకు డ్రోన్ ద్వారా వివిధ పంటలకు పిచికారి చేయగలరు. డ్రోన్ కెపాసిటీ 10 నుంచి 12 లీటర్లు ఉంటుందని, ఆసక్తిగల రైతులు కిసాన్ డ్రోన్ పూర్తి వివరాల కొరకు రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలన్నారు.


ఏఓ అన్వేష్కుమార్

# నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా రమావత్ కృష్ణనాయక్

ఆత్మకూరు మే 1 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీ బలోపేతం చెయ్యడానికి నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీ అయా విభాగాల వారీగా అధ్యక్షులను నియమిస్తూ పార్టీ ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా రాప్తాడు నియోకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా మండల పరిధిలోని వేపచెర్ల దిగువతాం డా గ్రామానికి చెందిన రమావత్ కృష్ణ నాయక్ను నియమితుల య్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి, రాప్తాడు నియోకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్లకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నాకు అప్పగించిన బాధ్యతలును సక్రమంగా నిర్వహించి, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కోన్నారు.


వైఎస్ఆర్ పార్టీ రాప్తాడు నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షుడుగా ఎన్నికైనా రమావత్ కృష్ణనాయక్

# 8,98,410 నగదు, 28 సెల్ ఫోన్లు స్వాధీనం... 29 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

నార్పల, మే 1 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పి.జగదీష్ టీమ్స్, నార్పల పోలీసులు సంయుక్తంగా పేకాట స్థావరంపై మెరుపుదాడులు నిర్వహించారు. గురువారం నార్పల మండలం గూగూడు గ్రామంలో స్వామి దర్శనానికి కడప, ప్రొద్దటూరు, తాడిపత్రి ప్రాంతాల నుండి పలువురు విచ్చేశారు.

గూగూడులోనే దర్శనం తర్వాత వీరంతా విందులో పాల్గొని అనంతరం అక్కడే పేకాట మొదలు పెట్టారు. ఈ సమాచారం జిల్లా ఎస్పీ గ కనుసన్నలలో నడిచే స్పెషల్ బ్రాంచి అధికారులకు సమాచారం వచ్చింది. ఈనేపథ్యంలో జిల్లా స్పెషల్ బ్రాంచి టీమ్స్ మరియు నార్పల ఎస్పై సాగర్ ఆధ్వర్యంలో సదరు పేకాట స్థావర ంపై మెరుపు దాడి నిర్వహించారు . రెడ్ హ్యాండెడ్ గా 29 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వీరి నుండీ 8,98,410/ నగదు, 28 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వీరందరూ కడప, ప్రొద్దటూరు, తాడిపత్రి ప్రాంతాలకు చెందిన వారిని పోలీసులు తెలిపారు

# తెలుగుయువత అధ్యక్షుల జన్మదినవేడుకలు

బుక్కరాయసముద్రం, మే 1 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం నీలారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగు యువత అధ్యక్షుడు బుగాని నరేంద్రకుమార్ యాదవ్ జన్మదినవేడుకలను గురువారం టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్బాబు ఆధ్వర్యం లో వారి కార్యలయం కేక్ కట్చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గోపాల్నాయుడు, ఆర్.ప్రకాష్ ,సురేష్ చౌదరి, రెడ్డిపల్లి నాయుడు, బొజ్జయ్య, ఆది, వడ్డె రామక్రిష్ణ, దేవా, నారాయణస్వామి, అరుగుల రాజు, తదితిరులు పాల్గొన్నారు.


కేక్ కట్చేస్తున్న నరేంద్రయాదవ్

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిని కలిసిన అంజి

బుక్కరాయసముద్రం మే 1 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శింగనమల నియోజకవర్గం సమన్వ యకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్కరాయ సముద్రం మండలం వడియంపేట గ్రామస్తులు మంత్రి ఆంజనేయులు అలియాస్(అంజి) మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.


మాజీ ముఖ్యమంత్రిని కలిసిన అంజి

# బుక్కరాయసముద్రం లో మేడే కార్యక్రమాలు

బుక్కరాయసముద్రం, మే 1 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సిపిఐ,సిపియం, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా 139వ అంతర్జాతీయ కార్మికుల దినోత్స వాన్ని(మేడే) నిర్వహించారు. ఈ సందర్భంగ ఎర్రజెండాలను ఆవిష్కరిస్తూ మేడేను జరుపుకోవడం జరిగింది. నాయకులు మాట్లడుతూ కార్మికు లందరికి ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత ,అసంఘటిత రంగ కార్మికులు పోరాటానికి సన్నద్దం కవాలి, కార్మిక వర్గంసాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మూ ర్పు చేయడానికి బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని దుయ్యబెట్టారు. 44 లేబర్ కోడ్ కార్మిక చట్టాలను 04 లేబర్ కోడ్లుగా కేంద్ర ప్రభుత్వలు తీసుకరావడం దుర్మార్గపు చర్యని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్చే శారు. దేశ జనాభలో 48 కోట్లుమంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ, ఆటో కార్మికులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కనీస వేతనం 35వేల రూపాయలు ప్రభుత్వం నిర్ణయిం చాలని డిమాం డ్చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యద ర్శి ఓ.నల్ల ప్ప, సిపిఐ నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి నారాయ ణస్వా మి, నియోజకవర్గం కార్యదర్శి టి. నారాయణస్వామి, మండల కార్యదర్శి మద్రిస్వామి, రైతు సంఘంనాయకులు బండి రామక్రిష్ణ, శ్రీనివాసులు, చిన్న తిరుపతయ్య, నాగేంద్ర, ఈశ్వర్, మునీర్, సద్దాం, పెద్ద తిరుపతయ్య, బాబా, రామ్మోహన్ ,రామాంజనేయులు, సిపియం నాయకులు మండల కార్యదర్శి కుళ్ళాయప్ప, సిఐటియు నాయకులు నాగేంద్ర, పుల్లయ్య, నెట్టికంటి, తదితిరులు పాల్గొన్నారు.


మేడే నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

## వైకాపా జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడిగా భాస్కర్

బుక్కరాయసముద్రం మే 1 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షునిగా బుక్కరాయసముద్రం జడ్పిటీసీ నీలం భాస్కర్ నియమితులయ్యారు. పార్టీలో ఆయన శ్రమించిన దానికి ఈ విధంగా పదవితో గుర్తించడం పై ఆయన హర్షం వ్యక్తంచే స్తున్నా రు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంతవెంకట్రామిరెడ్డి సూచన మేరకు అనంతపురం జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులుగా నీలం భాస్కర్ని నియమించడమైనది. ఈ సందర్భంగా జడ్పిటీసీ నీలం భాస్కర్ మాట్లడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులుగా నన్ను నియమించినందుకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంతవెంకట్రామి ెడ్డి, హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు, శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త సాకేశైలజానాథ్, ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, వైకాపా నాయకులకు నాతోటి కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రుణపడి ఉంటానని పార్టీ లో బాధ్యతాయుతంగా పనిచేస్తూ మీ అందరి మన్నలను పొందుతానని తెలియజేశారు.


నీలం భాస్కర్

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ పరిశీలించిన కమిషనర్ బాలస్వామి

అనంతపురం మే 01 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి సాధారణ పర్యటనలో భాగంగా గురువారం కమల నగర్లో డ్రైనేజ్ వాటర్ ఓవర్ ఫ్లో అవుతుంటే వాటిని గమనించి సంబంధించిన సానిటరీ ఇన్స్పెక్టర్ పిలిపించి దగ్గరుండి వాటిని సెప్టిక్ ట్యాంక్ ద్వారా డ్రైనేజీ వాటర్ తొలగించడం జరిగింది... అనంతరం మూడవ సచి వాలయం వినాయక నగర్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ప్రక్రియను కమిషనర్ గారు, డిప్యూటీ కమిషనర్ తో పర్యవేక్షిం చారు. ముఖ్యంగా పెన్షన్లు పంపిణీ విషయము సెక్రటరీలతో అందరితో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పెన్షన్లు సజావుగా పంపిణీ చేయాలని సూచించారు... ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని, ఇంచార్జ్ హెల్త్ ఆఫీసర్ నరసింహలు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, నోడల్ ఆఫీ సర్ పెన్నొబులేసు, సచివాలయం సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.


పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు

## అఖిల భారత బహుజనుల సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం..
### - కమిటీ సభ్యులను అభినందించిన కర్ణాటక ఎంపీ శ్రీరాములు

అనంతపురం కల్చరల్, మే 1 ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీ శ్రీరాములు ప్రత్యేకంగా ఆయన స్వగృహానికి అఖిలభారత బహుజనల సంక్షేమ సంఘం సభ్యులను ఆహ్వానించారు. సంఘం ఆధ్వర్యంలో బహుజనుల తరపున చేస్తున్న పలు కార్యక్ర మాలను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ సంగం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ మనవల ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుండ్లపల్లి శాంతిరాణి, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరు సుందర రాజు, జిల్లా కార్యదర్శి ముంటిమడుగు శ్రీరాముల, చంద్రశేఖర్ పామిడికి చెందిన ఎంసీ నాగరాజు, గుంతకల్ నారాయణ, కాలే జ్ లెక్చరర్ ఉస్మాన్ తదితరులను ఎంపీ శ్రీరాములు ఘనంగా సన్మా నించారు. ఇలాగే నీతి నిజాయితీతో బడుగు బలహీన బహుజనుల పక్షాన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ శ్రీరాములు సలహాలు సూచ నలు పాటించి సంఘం అభివృద్ధికి బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు మనవల ఆంజనేయులు అన్నారు.


ఎంపి శ్రీరాములుతో అఖిల భారత బహుజన సంక్షేమ సంఘం నేతలు